ఓం శ్రీజగద్గురవేనమః

శ్రీరంగేశ్వరశతకము.

ఇది

నర్సారావుపేట తాలూకా
సంతగుడిపాడు గ్రామనివాసుఁడగు
దండూరి రంగేశ్వరస్వాములవారి ప్రియశిష్యుఁడగు

వాలిచర్ల హనుమయ్యచే

రచియింపఁబడి

గురిజాల తాలూకా
మోర్జంపాడు గ్రామవాస్తవ్యుఁడగు
బ్రహ్మశ్రీ శివకోటి కృష్ణయార్యులవారి
ప్రియశిష్యుఁడగు

శిరసనగండ్ల గామయ్యగారిచే

పరిష్కరింపఁబడి

(ప్రతిసంఖ్య 500 ప్రతులు)

గుంటూరు శ్రీవిద్యారామముద్రాలయమునందు
ముద్రింపఁబడియె

1924

కాపీరైట్ రిజిష్టర్డ్] [వెల 0-5-0

ఓ మ్.

శ్రీజగద్గురవేనమః

పీ ఠి క.

ఆర్యవరులారా! సుహృదులారా

నేను వచియింపంబోవు దీనా[illegible]చుడి శ్రీమత్కొండవీటి సీమయందలి గుంటూరుజిల్లా నర్సారావుపేట తాలూకాలోచేరిన విక్కుర్తిగ్రామంబునకు సామీప్యమందొప్పుచున్న అన్నవరపుగ్రామ నివాసుండును విశ్వకర్మకుల సంభవుండును వాలిచర్లవంశ సంజాతుండునగు బ్రహ్మయాచార్య లక్ష్మమాంబ గర్భజనితుండను మాతృపితృపూజా దురంధరుండను హనుమయ్యయను నామాంకితుండను శ్రీ సంతగుడిపాటి పురవిహారియగు చెండూరి రంగేశ్వరస్వాములవారి పాదకమల మకరంద మరందపానతుంది లేందిందిరుండనై సాంఖ్యతారక మనస్కపరిపూర్ణ బోధలవడసి తద్గురుయాజ్ఞ ప్రకారంబు ప్రవర్తించుటచే నీకవిత్వధోరణి లభించెగాన లక్షణ శాస్త్రజ్ఞుండను గాను. యీ రంగేశ్వర శతకంబునందు వేనవేలు తప్పులున్నప్పటికి భగవద్భక్తి పారాయణుండనై "చెరుకునకు వంకబోతేమి చెడునతీపి" యని నార్యోక్తిచే చెప్పంబడునట్లు రచియించితిని యీగ్రంథంబొప్పుగా గ్రహించి నన్ను కృతార్థునిగా జేయుమని కవి విద్వాంస ప్రకరంబును ప్రార్థించుచున్నాడను.

ఇట్లు సుజనవిధేయ పరమాణువు,

వాలిచర్ల హనుమయ్య.

అన్నవరము.

ఓం.

శ్రీజగద్గురవేనమః

శ్రీరంగేశ్వరశతకము.

(ఈగ్రంథమునందు సీసపద్యములకు గీతములన్నియు ఒకేమాదిరిగా నుండును గనుక చదువరులు తెలుసుకొనగలరు)

సీ॥ సద్గురునమ్మియు సంశయంబులు మాని।
చింతదొలంగియు సిద్ధముగను।
లోకభ్రాంతినిమాని లోభంబువదలియు
నార్యసన్నిధిజేరి అందముగను
సాధులందరువిని సమ్మతించియు తుదక్
సత్సిష్యులకుదెల్పు సరళిగాను
శ్రీగురునాజ్ఞచే సీసపద్యంబుల
చెప్పబూనితినయ్య శీఘ్రముగను
గీ॥ భక్తులనుబ్రోవ బిరుదుచేపట్టినావు
నమ్మితిని నన్నుబ్రోవు విన్నాణముగను
పుడమి శ్రీ సంతగుడిపాటి పురవిహార
సద్గురూత్తమ రంగేశ మానిచందా॥

సీ॥ పరిపూర్ణుడౌ వీరబ్రహ్మంబు నేగొల్తు
సుజ్ఞానిసిద్ధయ్య స్తుతినొనర్తు
నేకశిష్యుడా సునీ నీమంబుతో దల్తు
వేమనయోగిని వేడుకుందు
యీప్సితంబుతో సనారీశ్వరు నెంతును
ఘనసదానందయోగిని స్మరింతు
చెరుకూరి శివరామ శేఖరు ప్రార్థింతు
భాసిల్లు సత్తెనపల్లి వాసు
డైనఫీరోజిని యాహ్లాదకర మొప్ప
సేవింతు త్రికరణసిద్ధిగాను
గీ॥ భక్తులను బ్రోవ బిరుదు చేపట్టినావు
నమ్మితినినన్ను బ్రోవుమిన్నా లెముగను ॥పుడ॥ 2
సీ॥ ఇక మహామాన్యులైన యీశ్వరి ప్రార్థింతు
యాగంటివారల యాశ్రయింతు
పూదోటవారిని పొలుపొందగా కొల్వ
కోటప్పయనుగొల్తు కోరికలర
శివరామదీక్షితు స్థిరభక్తితో నెంతు
అప్పయమంత్రిని యాత్మదలతు
పరశురామయగార్ని ప్రఖ్యాతిగా గొల్చి
భాగవతుల కృష్ణయోగినెంతు॥ భక్తు॥
సీ॥ శివకోటి కృష్ణను సిద్ధంబుగా గొల్తు
వరదెందుకూరి సాంబయనుదల్తు
మేటియౌ అలాన్వాల పాటివీ పూర్తిగా

యార్యులనుతియింతు యహరహంబు
పాటిల్లు యేల్పూరి కోటేశ్వరునిపాద
కమలముల్ పూజింతు ఘనతరముగ
కోరియు గుంటుపల్కోటయాచారిని
కొలగానివీరచార్యులభజింతు॥ భక్తు॥
సీ॥ మహివిశ్వకర్మ సంభవతపోధారేయ
చేండూరి రంగేశ చేకగాను
నీపదద్వంద్వంబు నియతిమీరగగొల్వ
పరిపూర్ణబోధచే భ్రాంతిదీర్చి
నటువంటిదంతయు దిటముగానీనామ
శతకంబును రచించిసమ్మతించి
వేడుచుంటినిగదా వేయువిధంబుల
జేయుఃమువిఘ్నంబు జెందకుండ॥ భక్తు॥
సీ॥ ధరణిలోపలయన్నవరపురమున విశ్వ
కర్మకులంబునగలిగె నెలమి
కాండర్షిగోత్రాన ఘనతజెందిన వాలి
చర్లవంశాంబుధిచంద్రుడనియు
ప్రఖ్యాతిజెందె సుబ్బయచార్యులనయుంబు
తనకులాచారపద్ధతివిడక
పరికించి కోటమాంబను వేగపెండ్లాడి
బ్రహ్మయాభిఖ్యని వడసెనార ॥భక్తు॥
సీ॥ అమ్మహాభాగుండు యానందకరమొప్ప
మాతపితృలపూజ మరుపులేక

జేయుచు పెద్దలజేరి సేవింపుచు
లోకధర్మముగాను లోభిగాక
దానశౌచంబులు తరుచుగా జరుపుచు
పెండ్లికి తమ మది ప్రేమగోరి
పతివ్రతం సాధించి పరమమైత్రిని బొందు
నట్టి మగువగోరి నవనిదిరిగె ॥భక్తు॥ 7

సీ॥ పరిపడిదేశాలు పరికించి చూచియు
పసుమర్తిపురిజేరి పదిలముగను
వరపురంబున గంగవరపు సుబ్బయగారు
తేజరిల్లుచు లక్ష్మిదేవితోడ
పుత్రులు ముగ్గురు పుత్రికలేగురు
బొడమియు సౌఖ్యంబుబొందుచుండ
వారియింటికినేగి వరుసగా సేవురి
పేక్షించె శక్తిని వేడుకలర ॥భక్తు॥ 8

సీ॥ మురియుచు వారిలో మూడవ పుత్రియు
లక్ష్మమ్మయందున లక్ష్యముంచి
కోరికదెల్పంగ కోర్కెదీర్చెదమని
యొప్పి సుమూర్తంబు నొనరుపరచి
వైవాహికమునెంతో వైభవంబుగజేసి
సాగనంపిరి యథాస్థానమునకు
ధవుని నిరంతంబు దైవసమంబుగా
తలచుచుండునుగదా తత్పరముగ॥భక్తు॥

సీ॥ మహిని వారలు యనమండ్రుపుత్రిల పుత్రి

కల నిర్వారనుగాంచి రలఘుమతుల
పొసగవారల జ్యేష్ఠ పుత్రుండ హనుమయ్య
యనుచు బిల్తురునన్ను యగణితముగ
దయతోడ మాతల్లి దండ్రులు లక్ష్మమ్మ
యను తరుణినిగూర్చి రనువుగాను
తత్వధూవరులను తప్పక నేప్రొద్దు
పూజించెదము మేము పుణ్యమనుచు
కామరొప్పగాను సద్గురుపూజగావించి
జెందితి మెలమియా నందపదవి ॥భక్తు॥

సీ॥ యెరుగను వేదంబు లెరుగను శాస్త్రంబు
లెరుగ పురాణంబు లెరుగనయ్య
అప్పకవీయంబు ఆంధ్ర చింతామణి
సర్వార్థగ్రంథంబు చదువలేదు
మాఘభారవి కావ్య మార్గంబుగనలేదు
కవికంఠపాశంబు గాంచలేదు
తప్పకనేను వేదాంతగ్రంథంబుల
పరిశోధనయుజేయ బడగలేదు ॥భక్తు॥

సీ॥ పొలుపొందగా సూక్ష్మ బుద్ధినాకునులేదు
మదమత్సరంబుల వదలకుండి
వంజనై విద్యను వన్నెకు దేనైతి
గర్వించి తుదకునే కర్మినైతి
కడుబీదవాడనై కడలేనియిడుములు
గుడుచుచునుంటి సద్గుణములేక

యికనైన నాయందు యీప్సితంబునుగల్గి
కడతేర్చుమయ్య యోంకారణార్య॥భక్త॥
సీ॥ యట్టులగురుమూర్తి నాశ్రయించుచు మది
చెప్పబూనితినయ్య శ్రేష్టులార
యతిగణప్రాసంబు లేమిలేవనిమీరు
యేంహ్యాంబు బూనకా యెరిగినాదు
ప్రార్ధనలనువిని పరిహాసమును జేయ
బూనబోకుడి బుద్ధిమనుజులార
సుతునిపల్కులు తండ్రి శుద్ధిజేయునుగదా
ఆలాగె నన్నును ఆదరింపు ॥భక్త॥
సీ॥ సజ్జనులుతప్పు సవరింపుచుందురు
దుర్జనంబులు తప్పు దోవవెతుకు
నట్లుగాదనిమిమ్ము నాశ్రయించుచునుంటి
నలుకలుంజెందకు డాద్యులార
మీబోటులకును మా మీదను యేంహ్యాంబు
గల్గిన మేమెట్లు గడువగలము
గనుకను యీపద్య కారణంబులువిని
తప్పులున్నను దిద్దు ధన్యులార ॥భక్త॥
సీ॥ ధరణిలోపల తల్లి దండ్రులు దైవమ
న్వేదంబులును బల్కె వేత్తలార
ఆలాగె భువిలోన ఆజ్ఞకుమీరక
తల్లి దండ్రులపూజ తరుచుగాను
జేయుచుండినమంచి శేమంబుగల్గును

శ్రీయు సంపత్తును చేరువగును
యిహానుము_క్తికి త్రోవ యిదియెకాని వేరె
యెక్కడవెతకినా నెరుగబడదు ॥భక్తు॥

సీ॥ గనుక నీలాగున ఘనభక్తితోడుత
పూజింపుచుండియు బుద్ధిగల్గి
సంసారమునయుండి సాత్వికబుద్ధితో
పరస్త్రీలగూడక భార్యతోడ
జేరియుండియు అక్క చెల్లెండ్లుతమ్ములు
అన్నలతోగూడి అందముగను
బంధువర్గంబుతో బహుసమ్మతిగనుండి
పనులన్నిజరుపుడి ప్రాజ్ఞులార ॥భక్తు॥

సీ॥ పరధనంబులగోరి పరుల హింసింపకా
శాంతబుద్ధినిగల్గి మంతనమున
ఘనుడను నేనని గర్వంబుబొందకా
పరులను దూషింప పరుగులిడక
కులము నాకెక్కువనా కూతలుబెట్టక
జీవహింసలుజేయ సిద్ధపడక
కల్లుసారాయిని ఘనమైన భంగియు
త్రాగి చెడిపోకుడి ధన్యులార ॥భక్తు॥

సీ॥ తనకులవృత్తినీ ధర్మంబుదప్పక
జేయుచుండియు తృత్తు జెరుపుకొనుచు
ఆశకుబోకను ఆగ్రహంబులుమాని
తనకుగల్గినదాన తృప్తిజెంది

అతిధి అభ్యాగతి నాదరించుడి శక్తి
గల్గినమట్టుకు క్రమముగాను
సకలజీవంబుల సమముగాజూచుచు
సత్యంబునిడకుడి సరసముగను ॥భక్తు॥

సీ॥ పతియె దైవంబని భావించి స్త్రీలెల్ల
సేవింపుచుండుడి శ్రేష్టముగను
యీవిధంబున శేవ యెప్పుడు జేయుచూ
యుండిన ఫలమౌను యువిదలార
యేలన యీ దేహ మెందుకుగొరగాదు
నిజముగానమ్ముడి నిపుణులార
పాపకూపంబులో బడినశించుటకాని
పట్టు యేమియులేదు వట్టిదాయె ॥భక్తు

సీ॥ పతియాజ్ఞ మీరక భక్తితో పూజించి
పెద్దల శేవింప ప్రేమగల్గి
అత్త మామల శేవ నద్దుగా జేయుచు
బావమరుదులుయున్న భక్తితోను
జూచుచుండియు యంతో జాగ్రత్తతోనాడు
బిడ్డలజూచుచు భిడియపడక
కల్లియహాముబాసి కామంబు కడద్రొక్కి
భక్తిగల్గియుయున్న భాగ్యమగును ॥భ॥

సీ॥ మురికిదేహంబిది మురియగాబోకుడి
కండలు మాంసంబు గల్గియుండు

మొముకలు నెత్తురు హెచ్చుగాగల్గియు
నాళ్ళు నరములుగల్గు కీళ్ళదయ్య
చీము పుసులునుగారి చీదరగల్గును
నమ్మబోకుడి వయసు నాణ్యమనుచు
జీవముపోగానె శీఘ్రంబె దీనినీ
అగ్నిలోగాల్తురు నవనిమంత్రు ॥భక్తు॥

సీ॥ నేను నాదనియేరు నేర్పుతో వినుడింక
నాది నేనెక్కడో నాణ్యముగను
మనము జూచుచునుండ మహిమీద నెందరో
నాది నేననుచును నీల్గినారె
వారిని గొనిపోయి వంహ్నిలో గాల్చియు
పూడ్చివేస్తిమిగదా పురుషులార
ఆరీతె మనమని అహమును వదలియు
పరులదూషింపకా పదిలముగను॥భక్తు

సీ॥ తనువుయుండగ లోక ధర్మంబుచక్కగా
జరుపుచు సద్గురు సరసజేరి
మోక్షమార్గంబును ముదముతో గనుమని
ఆర్యజనావళి నంచితముగ
జెప్పియుండిరిగదా మెప్పుగా నరులార
అలాగుగాజేయు డనిశమూను
కామ క్రోధంబులా కడకును జిమ్మియు
మవమేకము జేసి మానముగను ॥భక్తు॥

సీ॥ గురుమూర్తికిని యెంతో గురిగల్గి యభ్యంగ్న
స్నానంబు జేయించి సరసముగను
వస్త్రాభరణములు వనరుగా ధరియించి
పీఠాసనంబున ప్రియముతోడ
కూర్చుండ నియమించి గురునభిషేకంబు
జేశియు యాపైన చింతలుడిగి
అభివస్త్రమూచేత ఆతడివత్తియు
వీభూది ధరియించి విశదముగను ॥భక్తు

సీ॥ గంధాక్షి తదరించి ఘనముగా పత్రియు
పుష్పంబులాతోడ పూజసల్పి
తనగురుండనుగని తనుమనోధనముల
తనకుదోచినయట్లు దక్షిణొసగి
దూపదీపంబులు దుర్గుణంబులుమాని
వప్పగించియు వార్కి వైనముగను
ముక్తినొందుకొరకు ముఖ్యంబు యీరీతి
శ్రద్ధయుగల్గియు శాంతితోడ ॥భక్తు॥

సీ॥ పూజసల్పియు చాల బుద్ధిగల్గియువారి
పాద పద్మంబులా భక్తితోడ
నైవేద్యములనెల్ల నయముగా నర్పించి
నడుమునుగట్టియూ నాణ్యముగను
ద్వాదశ ప్రదక్షిణల్ త్వరపడక జేయుచు
వందనంబులు జేసి వరుసగాను

కర్పూర హారతి కడువేడ్కతో నిచ్చి
కరుణగల్గెడుదాక కదలకుండ ॥భక్తు॥

సీ॥ నిలుచుండి సద్గురు నీయాజ్ఞమీరను
ననిప్రమాణముజేయ మనసునుంచి
కన్నెత్తివీక్షించి కన్నారనీమదిఁ
విన్నాణమగుచుండె విశదముగను
నామదిరంజిల్లె నీమదిదీర్చెద
కోరుమా యప్పన్న కుదురుగాను
నతిభక్తితోమళ్ళ నతివందనముజేసి
నాగతియేమని నడుగుచుండు ॥భక్తు॥

సీ॥ అంతటగురుమూర్తి ఆనందమును జెంది
నీగతి నిర్గతి నిజము జేతు
యనుచు దెల్పియునది యాలాగునంటివా
కలియుగంబున కర్మ కాండచేదువు
నకును నాలుగుమెట్లు నాణ్యంబుగానుండె
అవియేవియనగను యాలకించు
వొకటియు ఓన్మాలు వొప్పుగాజదువుట
గుర్తుగా రెండోది గురిగవినుము ॥భక్తు॥

సీ॥ గుణితము బెట్టుటా కుదురుగా మూడోది
పుస్తకంబును చద్వ పూజితంబు
నాల్గోది అర్ధంబు నరసిచాలించుట
నబ్బె జ్ఞానంబుకు నాల్గుగలవు
అవియేవియనగ నీ వతిభక్తితో విను

వాకటి తారకమును బొందుటయును
సాత్వికివిను రెండు సాంఖ్యం బిచారించి
అమనస్క మెరుగుట ఔనుమూడు॥ భ॥

సీ॥ పరిపూర్ణ మెరుగుట బరగంగ నాల్గావె
అంతట మెరుకను సణగ ద్రొక్కి
ప్రబలమౌ భవకర్మ పంచబంధంబుల
త్రెంచుకొనుట జన్మ త్యాగమగును
గనుకను వినుతారకంబును నెరిగింతు
నేనైన గురుమూర్తి నేర్పుతోడ
కుడిహస్తమును నేను కుదురుగా నీశిరం
బందునుంచియు నెంతో భద్రముగను॥ భ

సీ॥ హస్తమస్తకము సంయోగంబు యిదెయని
అభయ హస్తమిచ్చియు నగణితముగ
వుత్పత్తిస్థితిలయం బొప్పగా గలబ్రహ్మ
వ్రాతను దుడియుట వైనముగను
నొష్ట పీభూదియు నొనరుగా ధరియించి
నాలుకమీదను నాణ్యమైన
జ్ఞానబీజంబులు జ్ఞప్తితోడుతనాటి
కుడిచెవిక మంత్రంబు కుదురుజొన్పి॥ భ

సీ॥ బీజముల్ మొలచుట ప్రేమతోడుత గురుని
పాదతీర్థంబున పదునుపరచి
సరస ఆ త్రివిధప్రసాదంబు నొసగియు
సంతమీదను తారక మంత్రమూను

నుపదేశమును జేసి నాకంటిలోపల
తారకబింబంబు తళుకుజూపి
అంతటఖేచరి అరుదైనభూచరి
శాంభవిమఖ్ముఖి చయమురాధ ॥భక్తు॥
సీ॥ ముద్రలుఐదులో ముఖ్యమౌ షణ్ముఖి
ముద్రనుబట్టించి ముదముతోడ
లోజ్ఞప్తితోడుత లోపలపైదృష్టి
నుంచినా ధ్వనులను నుండునిజము
యీవిధంబునబట్టి నే నెరుగ జెప్పినవేళ
దినదినంబులు గడియ దీక్షతోను
రెట్టింపగామది రేబగల్ శోధన
ఆశబ్దమందుంచి అగణితముగ ॥భక్తు॥
సీ॥ శోధనశాయగా సిద్ధంబుగాకొన్ని
దివసంబులకునెంతో దివ్యముగను
ఝిణినాదంబును శ్రేష్టంబుగాగల్గు
మరికొన్నిదినములకు మంచిగాను
ఝిణిఝిణీనాదంబు శీఘ్రంబె వినుపించు
యికకొన్నిదినముల కినుముగంట
మరికొన్నిదినముల మొయుగును శంఖంబు
ఆవలకొన్నింటి కౌనుభేరి ॥భక్తు॥ 34
సీ॥ అటుమీదటను మెంతో అనువైనతాళంబు
మరికొన్నిదినముల మామృదంగ
మిమ్మల తరువాత మేఖనాదంబును

యీవిధంబున దశ విధములైన
ప్రణవనాదంబులు ప్రఖ్యాతివిరుపించి
యీపదియునాదంబు లేకమౌను
నందాక సాధింప నంతటనదియొక్క
తారకంబౌనుగా ధరణిలోన ॥భక్తు॥ 35

సీ॥ ఇకనుసాంఖ్యంబును వివరించెదనువిను
చరచరాత్మకంబు జగతిలోన
సకల శాస్త్రంబులు సర్వవేదంబులు
యితిహాసపురాణ హేతువులును
ఓంకారమువలనె వొప్పుగా జనియించె
నాప్రణవరూపంబె నాత్మరూపి
పంచముఖంబులై పంచభూతంబులై
పంచకర్తలుగాయె బరగుచుండె ॥భక్తు॥

సీ॥ పంచవర్ణంబులై ప్రఖ్యాతిగా యిలను
సకలంబునకునెల్ల సత్యముగను
సృష్టిస్థితిలయ శేఖరుండొక్కడే
సుజ్ఞానముతోవిను సుగుణతిలక
ప్రణవంబువలనను పరతత్వ లేకిను
నాకాశమునుబుట్టె నాదరమున
ఆకాశమువలన నావాయువ జనించె
వాయువ్వలో నగ్నియు వరుసగలై ॥భక్తు॥

సీ॥ అగ్నిన నుదకంబు నమరంగబుట్టెను
నుదకాన భూమియు నొనరబుట్టె

భూమిని సస్యముల్ బుట్టెనుయాపైన
సస్యాదులవలన సరసముగను
అష్టదశారూప మాదైన ధాన్యాది
వాటిన నన్నంబు వరుసగల్గె
అన్నంబువల్లను నసువుగామనుజులు
వుత్పత్తియాయను నుచితముగను॥భక్తు॥

సీ॥ అన్నమయరూపంబు నాక్రమంబెట్లన
శల్యధాతుమాంస చర్మరోమం
బరయంగ నీయైదు పృధివి తత్వంబులు
రక్తమూత్రమెదడు రాజితముగ
శ్రోణితంబుతోనైదు శుచిజలతత్వమా
ఆకలిదప్పిని ద్రాదిజాగు
సంగంబులతోనైదు సహజగ్నితత్వమై
చెన్నొందుచుండును శ్రేష్టముగను॥భక్తు॥

సీ॥ పారుట యెగురుట పరిపరిచదరుట
తిరుగుట యాడుట స్తిరముగాను
యీయైదు నెంచంగ నీవాయుతత్వంబు
తలపుధీ రనుమాన ములనుగమన
శబ్దంబుతోనైదు సరియు నాకాశంబు
శబ్ద తత్వములైదు సఖ్యమయ్యె
యిరువదినైదుగా నీతత్వములు నాయె
నిశ్చలచిత్తనీ నిజమునెరుగు ॥భక్తు॥ 40

సీ॥ పుడమివెయ్యోభాగ మునబుట్టె నోషధుల్
వినవయ్య సత్పుత్ర వేడుకలర
వాటిలోపలబుట్టె పాటింపనన్నంబు
అన్నంబునను రక్తమమరబుట్టె
రక్తంబుచేబుట్టె రయమునమాంసంబు
ఆమాంసమున మజ్జవవతరించె
నందున అస్థియు నమరంగబుట్టెను
అస్థిచేసర్వాంగములకు పిదప॥ భక్తు॥

సీ॥ చర్మంబుగల్గెనా చర్మంబువల్లను
రోమంబులుబుట్టె రూఢిగాను
అవనిరక్తము మొద లగురసంబులకును
శుక్లంబుగలెపు స్ఫుటితరముగ
ఆశుక్లముచెరతి యందునాశయుగల్గి
శివశక్తులును రెండు జేరియుండు
ఆకారణంబున ననువుగావీరల
శుక్లశోణితముజే ర్పుండుపిదప ॥భక్తు॥

సీ॥ అనువొందు పిండంబు నామీదమాసంబు
నకుశీర్ష మేర్పడు ప్రకటితముగ
రెండవమాసాన మెండుగాబాహులు
యేర్పడియుండును యికనునాల్గు
మాసంబులకునౌను మధ్యవయంగముల్
అయిదుమాసంబుల కౌనురోమ

మారవమాసాన అనువుగాశల్యముల్
బుట్టియుండెనుగదా బుద్ధిమంత ॥భక్తు॥

సీ॥ యేడవమాసాన యేర్పడును సంపూర్ణ
జీవంబువినుమింక సిద్ధముగను
యెనిమిదోమాసాన నెసగుసుజ్ఞానంబు
నంతటజ్ఞప్తిచే నాదరమున
తనపూర్వజన్మంబు దలచుచుండును చాల
ఆగర్భములోనుండి నాత్మతనదు
వెనుకటిస్థావరంబౌను జంగమయాది
వెరపుచేతను నెంతో వేగిరమున॥భక్తు॥

సీ॥ యెరుకచేవినుమింక యెనుబదినాలుగు
లక్షలజీవంబు లక్షణముగ
తనపుట్టుకల్ మర్వ దలచుచుండియుధ్యాన
రూఢుండుమైయుండి ప్రౌఢిగాను
యాధ్యాన్నములమరి యరయుముసంపూర్ణ
మాయనాబహిరంగ మైనయట్టి
ధ్యానప్రవేశమై ధైర్యంబుతోడుత
నవమాసమునబుట్టె నవనియందు ॥భ

సీ॥ యట్లుజ్ఞానెయుండి యజ్ఞానమాకళా
యోనిమూలంబున యుదయమయ్యె
మరిదానిస్పర్శచే మతిగతిజెడిజ్ఞాన
దూరమైమాయను జేరికొనియు
నందుచేతను నీశ్వరనుమంత్రజపితంబు

పూర్వపక్షంబయ్యె బుద్ధిమంత
గనుక నేమనము గడిబిడియయ్యెను
హాంధకారంబును జెందియుండె॥భక్తు॥

సీ॥ సత్యంబు యీలోక సకలస్థావరజంగ
మాత్మకంబగుజీవ మాదిగాను
మాయలై మదుపాన మత్తులౌటకు నేమి
సందేహమే లేదు సహజముగను
ఆమాయచుత్పత్తి నరయ స్థితిలయకు
కారణంబై యుండె గనుమునింక
ఆమాయెజగమంత యైకట్టుబడియుండె
అదెవిష్ణుమయమని యనగబడును ॥భ॥

సీ॥ ఆకారమునుమాయ అదినెరుంగుటకును
కర్తృత్వమునిరా కారమూను
నిర్మించుటకుకర్త నిజముగావినుమింక
యోనిమాయనుమూల మైనదావె
వినుమదియెట్లన వేశ్యయనెడుస్త్రీయె
యొక్కవృక్షంబుగా యొనరుచుండు
ఆవృక్షమునకును అరయుము స్తనకర్ణ
ములుకొమ్మలుగనుండు ముఖ్యముగను ॥భ॥

సీ॥ కన్నులుపుష్పముల్ గనుముయాధారమె
ఫలముగాయుండును ప్రబలముగను
ఆబ్రహ్మవిష్ణువు నారుద్రిపరులు యీ
దిట్టమహామాయచే కట్టుబడిరి

అమాయకువెలిగ అయిదుమూర్తులుగల
వవియేవియనగను ఆలకించు
కర్మసదాక్యయు కర్తుపదాక్యయు
మూర్తిసదాక్యయు ముదముతోడ ॥భ॥

సీ॥ శివసదాక్యయు సదాశివసదాక్యంబులు
మాయకుజిక్కక మలినమొదలి
యుండునుయవియొప్పు డు చిత్రంబుయామీద
నేనునుసూర్యుండ ననియువేగ
చెప్పెదవినుమింక శ్రేష్టమౌమనముచే
నుత్పత్తిస్తిథిలయం బొప్పుగాను
గల్గినందున మనోఘనమారుతంబును
యీశ్వరునందున నేకపరచి ॥భక్త॥

సీ॥ ధ్యానించువాడెయీ ధరణినెవ్వండైన
వాడె సద్భక్తుండువనరుగాను
మరణజన్మములేని మార్గమెర్గునువాడె
నాణ్యంబుగావినుు పుణ్యచరిత
సత్యంబుగా నింక సద్బ్రాహ్మణుండును
అట్టివాడెయౌను అందముగను
యిట్లనివేదాలు నింపుసొంపుగబల్కె
వేగిరపడుమింక వేట్కతోడ ॥భక్త॥ 51

॥ ఇక నమనస్కంబు నెరుగ దెల్పెద విను
విషయంబులనెవాటి విశదముగను

జీవబ్రహ్మైక్యంబు జెప్పెద యట్లనిన
అయిదు వేదంబుల యందునుండు
మహావాక్యములద్వార మర్మంబు దెలియుము
నదియు యేలాగని యడిగితీవ
ప్రజ్ఞానబ్రహ్మంబు ప్రతియహంబ్రహ్మాస్మి
యనియుండుయింకను యాలకించు ॥భ॥

సీ॥ తత్వమశిబ్రహ్మంబు తరువాత అయమాత్మ
బ్రహ్మంబుయనియును ప్రబలముగను
గనుగొను సర్వదం ఖల్విదంబ్రహ్మను
నయిదు వాక్యంబులు నమరియుండు
ఇవియెందులోవన యెరుగుము దెల్పెద
ప్రధమమౌప్రజ్ఞాన బ్రహ్మమనెటి
మహావాక్యమునుజూడ మదిబల్కుబుగ్వేద
జ్ఞానకాండంబులో ఘనముగాను ॥భ॥

సీ॥ తైత్తరీయోపనీషత్తులోలక్షణ
వాక్యమైయున్నది వైనముగను
ద్వితియహంబ్రహ్మాస్మి తెలియుమావాక్యంబ
జుర్వేదమందున జూడగాను
జ్ఞానకాండంబులో ఘనమైన తైత్తరీ
యుపనిషత్తులో శిష్యుడాదిపల్కు
తత్వమశిబ్రహ్మంబు తరుచైనవాక్యంబు
సామవేదంబులో సరసముగను॥భక్త॥

సీ॥ జ్ఞానకాండంబులో ఘనమైనబాండ్రోగ్ర
ఉపనిషత్తులోగురు వృషమునిచ్చె
అయమాత్మ బ్రహ్మమ థర్వణవేదాన
జ్ఞానకాండంబులో గానుపించు
మండూక్యపనిషత్తు మెండుగాపరిపూర్ణ
మహావాక్యమైయొప్పు మానితముగ
గనుగొనుసర్వదం ఖల్విదంబ్రహ్మను
మహాతరవాక్యంబు మరుగులేక ॥భక్తు॥

సీ॥ ప్రణవవేదంబులో ప్రఖ్యాతిగా జ్ఞాన
కాండంబులోపల గనుగొనంగ
ప్రభలంబుగా విశ్వబ్రహ్మపనిషత్తులో
పరిపూర్ణవాక్యమై బరగుచుండె
యీాయైమనః మహాయిరువైన వాక్యాల
ద్వారానజీవంబు తథ్యముగను
బ్రహ్మైక్యమునుబొందు పద్ధతి తెల్పెదను
సావధానిగవిను సజ్జనుండ ॥భక్తు॥ 56

సీ॥ లక్ష్యముంచి మొదటిలక్షణవాక్యంబు
అర్థంబుదెల్పెద నతిముదమున
ప్రజ్ఞానబ్రహ్మంబు ప్రజ్ఞానమనియును
బ్రహ్మంబుయనిరెండు పదములాయె
అందులోప్రజ్ఞాన మనియేటి పదముకు
తెల్పెదభావంబు తేటగాను
యీాదేహమందున యిరువైనజ్ఞానంబు

వివరించెదను నింక వేట్కతోడ ॥భ॥

సీ॥ అంతఃకరణముల ననువుగా గూడియు
శ్రోత్రముల్ ద్వారాన సొంపుమీర
దశవిధనాదముల్ తరుచుగాను గ్రహించె
జ్ఞానంబె ప్రజ్ఞాని గనుమునింక
ఆ జ్ఞానమును జూడ నంతఃకరణముల
జేరి నేత్రంబుల ద్వారమునను
పంచరంగులనెంతొ పరికించిచూచేది
ప్రజ్ఞానమనియన బరగుచుండు ॥భక్తు॥

సీ॥ అజ్ఞానమునుమరి అంతఃకరణముల
జేరినాశికముల ద్వారమునను
వాసనదుర్వాస నైసుగాను గ్రహించె
జ్ఞానంబె ప్రజ్ఞాని మానితముగ
అజ్ఞానమునుమరి అంతఃకరణముల
జేరిజింహా ద్వార సిద్ధముగను
షడ్రసంబులరుచుల్ చక్కగాను గ్రహించు
నదియె ప్రజ్ఞానంబు నగణితముగ ॥భక్తు॥

సీ॥ అజ్ఞానమెతిరిగి నంతఃకరణిగూడి
త్వాకుయందున జేరి ధర్మముగను
దేహంబుయందున తెలియును చలిగాలి
వేడిగాలియుదోలె వేగిరముగ
అనుచును దెలిశేటి అజ్ఞానమునుమరి
ప్రజ్ఞానమనియును ప్రబలుచుండె

యిట్లును విషయంబు విశదంబుగాగను
అందుచే ప్రజ్ఞాన మనగబడును ॥భక్తు॥

సీ॥ యికను బ్రహ్మంబనె యీపల్కు కర్థంబు
నెరుగదెల్పెదవిను డింపుమీర
బ్రహ్మాండములయందు బరగెను బ్రహ్మాండ
సకలదేహములందు సత్యముగను
బ్రహ్మపిపీలిక పరియంతరంబును
సర్వభూతములకు సాక్షిగాను
ప్రజ్ఞానమొక్కటై బరగుచుండెనుగాన
అదియె బ్రహ్మంబని యనగనొప్పె॥భక్తు

సీ॥ గనుమహంబ్రహ్మాస్మి యనెమహావాక్యంబు
కర్థంబునెరిగింతు నందముగను
ఆశిష్యవాక్యముల్ కహమనియనియును
బ్రహ్మంబుననియును బరగనస్మి
యనిమూడుపదములు నైయుండెనందులో
అహమనుపదముకు ననువుగాను
వాక్యార్థలక్ష్యార్థ మైనంబుగా రెండు
అర్థంబులైయుండె అందునరయ॥భక్తు॥

సీ॥ అవియేవియనగను అహమనుపదముకు
దేహేంద్రియంబులు తేటగాను
ప్రాణాదివాయువుల్ పరగంగనివియన్ని
జడరూపములుగాన జగతిలోన

నిత్యంబులునుగావు నెరుగుమహంకార
పదమునకు వాక్యార్థ పద్ధతిదియె
యిందుకులక్ష్యార్థ మిక దెల్పెదనువిను
నిందుమనంబుతో నిక్కముగను ॥భక్త
సీ॥ పరిపూర్ణమురీతి పరమాత్మరూపమై
దేహేంద్రియమనః ప్రాణ ధీమతులకు
సత్యమానంటక సాక్షిమాత్రముగాను
నిత్యప్రకాశించు ప్రత్యగాత్మ
యిదియులక్ష్యార్థంబు యిక బ్రహ్మపదముకు
బ్రహ్మపదవాక్యార్థ పద్ధతౌను
యికనులక్ష్యార్థంబు యేలాగునంటివా
బ్రహ్మాండము లకంత బాంహ్యములను ॥భ॥
సీ॥ పరిపూర్ణమైయుండె బ్రహ్మశబ్దముచేత
వర్ణింపబడ్డదో వైనముగను
అదెబ్రహ్మపదమున కరయులక్ష్యార్థమా
అస్మిపదమునింక నాలకించు
పైనజెప్పినరెండు పదములకర్థంబు
తీసివేశియునట్టి దివ్యమైన
లక్ష్యార్థములనైక్య లక్షణమెరుగుచే
అస్మియనుపదమున కర్థమౌను ॥భక్త॥
సీ॥ యిట్లుదెల్యువార లెట్లుండవలెనంటె
నేన్బ్రహ్మమనుచు నేరవలయు

అదియస్మిపదమున కర్థంబుయాానెంత
దూరంబువెతకినా తుదకునేన
యనుచునుయవ్వరు గనుగొనుచుండిరొ
ముక్తిజెందెదెటివారు ముఖ్యముగను
సకలమాావేదాంత శాస్త్రంబులునుబల్కె
చెప్పెదవినుమింక శ్రేష్టముగను ॥భక్త

సీ॥ యికతత్వమసియనె యాాగురువాక్యంబు
మూాడుపదములాయె ముఖ్యముగను
త్వంపదమనియును తత్పదమనియును
అశిపదంబనియును జౌనుమూాడు
వాటికిలక్ష్యార్థ వాాక్యార్థములుగల
వాటిని వివరింతు వైనముగను
త్వంపదంబునవ్యష్టి తనుస్థూలసూాక్ష్మంబు
కారణదేహముల్ గనుమునింక॥భక్త॥

సీ॥ జాగ్రస్వప్నసుషుప్తి జతగూాడి యాామూాడు
విశ్వతైజసప్రాజ్ఞ వివరముగను
జీవ చైతన్యము చెప్పెదవినుమింక
కర్తుత్వకించత్వ క్రమముగాను
భాతృత్వభోక్తృత్వ బరగెడు గుణములు
త్వంపదవాాక్యార్థ మింపుగాను
యికనుల క్ష్యార్థంబు యెరిగించెదనువిను
సాత్వికబుద్ధిచే సరసముగను ॥భక్త॥

సీ॥ దినుము దేహత్రయం బునవిలక్షణమును

క్రియవ స్తసాక్షియై తేజరిల్లు
పంచకోశవ్యతిరిక్త మెంచ సచ్చిదానంద
రూపంబెకూట స్థ రూపమౌను
మరియు దేహేంద్రియ మనోప్రాణములకును
లక్షణకూట స్థ రాజతంబు
యిదియేలత్వార్థంబు యికనుతత్పదమున
కర్థంబుదెల్పెద నాలకించు ॥భక్తు॥

సీ॥ సమష్టిదేహావ స్థాత్రయాత్మికమౌయె
విరాడ్ఢిరణ్యగర్భనుమునింక
నవ్యాకృతంబైన నామాయప్రతిబింబ
చైతన్య సర్వజ్ఞ తత్వములను
సర్వేశ్వరత్వంబు సర్వాంతరామియు
యిత్యాదిగుణముల యిరువుజేరి
వాక్యార్థమును నెప్పి వైభవంబుగనుండు
యికనులత్వార్థంబు నెరుకపరతు॥భక్తు॥

సీ॥ వస్తుకృతకాలకృత వనరుగాదేశకృత
పరిచ్ఛేదరహితంబు ప్రాభవముగ
స్వజతీయ విజతీయ స్వగతభేదంబును
రహితంబునై యుండ రాపులేక
సత్యజ్ఞానానంద స్వస్వరూపంబైన
పరిపూర్ణ్ణద్వైతీయ బ్రహ్మమౌను
యిదియేల త్వార్థంబు యికను యీరెండును
వాక్యార్థములత్రోసి వైపునెరిగి ॥భక్తు॥

సీ॥ లక్ష్యార్థములు రెండు రాసిగా జేయుచే
నసిపదంబనుచును యనగబడును
ఐక్యంబునేలాగు నౌనని యుంటివా
ఘటమందుజలముంచ గనుమునంబు
ఆకాశ ప్రతిఫలిం చందు ఘటజలంబు
తీసివేయంగనే తీవ్రముగను
ఘటకాశమహాకాశ మెట్లాగొనాలాగ
తెలియుము నైక్యంబు తేటపడగ॥భక్తు॥

సీ॥ అయమాత్మ బ్రహ్మనె ఆమహావాక్యంకు
అయమనియును యాత్మయనియునింక
బ్రహ్మంబుయనిమూడు భావంబులైయుండె
యెట్లనదెల్పెద యెరుగుమింక
సర్వప్రపంచమా చైతన్యమేవిను
అయమనుపదమున కర్థమౌను
తనుమనః ప్రాణంబు తగననిత్యంబౌను
ప్రత్యగాత్మేయాత్మపదముయవును॥భ॥

సీ॥ దృస్యపదార్థంబు తుదకనిత్యంబని
కనుము బ్రహ్మాండంబు కడకుద్రోసి
పైనున్న ప్రాకాశ పరిపూర్ణమే బ్రంహ్మ
పదమునకర్థమై బరగుచుండె
యీరీతి దృఢముగ నెంచియు మనమందు
నితరకార్యంబులు వెడలద్రోలి

జీవబ్రహ్మైక్యంబు శిద్ధిగాజేయుచే
సమ్మతమనబడు సత్యముగను ॥భక్తు॥

సీ॥ సర్వఖల్విదబ్రహ్మ సహజవాక్యంబుకు
చెప్పెదవినుమింక శ్రేష్టముగను
గోక్షీరములభంగి ఘృతముక్షీరములందు
కుదురుకొనియున్నట్లు గుర్తుగాను
కాష్టమందగ్నియు కనరాకయున్నట్లు
సర్పమందమృతం సరణిగాను
చీకటిలోవెల్గు జేరియున్నట్లుగా
పరమాత్మయంతటా ప్రబలియుండు॥భ॥

సీ॥ అనియిట్టివిధమున నైదువాక్యములచే
బ్రహ్మవిచారంబు పరగజేసి
పైనున్న చైతన్య బ్రంహ్మమే నేననియు
నిన్నునీవే తెలియు నిశ్చముముగ
యిదియె ప్రయోజనం బింతవరకునీవు
నిండియున్నావుగా నెరుకవయ్య
యికనీవులేనట్టి యీయచలభావంబు
కనుగొననీ ప్రజ్ఞకల్గయాను ॥భక్తు॥

సీ॥ పరిపూర్ణభోధను పరగదెల్పెదనింక
ప్రజ్ఞలుమానుమో పాపరహిత
యీబోధయందున యేమాత్రమునునీవు
నేనుండబోముగా నిశ్చయముగ
నీవునేబోదుమని నిముషమాత్రంబు

నైననుచింతింప నగునెనీవు
గానసేజెప్పేటి ఘనగురువాక్యంబు
కడుప్రేమతోవిను ఘనుడవాదు॥భక్తు॥
సీ॥ యిపుడు నేజెప్పేటి యీమర్మమెల్లను
తల్లియేమనకును తరచితరచి
చెప్పియుండెనునింక శ్రేష్టులౌ పెద్దల
సూక్తులువినియును జూచుచుండి
కనియుండి గుడ్డియు వినియుండిచెవుడుగా
పడియుంటిమయ్యయో భద్రమికను
నేగురునాజ్ఞచే నేర్చినదంతయు
నెరిగింతు విడుమింక నేర్పుతోడ॥భక్తు॥
సీ॥ ద్వాదశిషోడశి తరువైనపంచద
శోధించియీపైన బుద్ధిమంత
పరిపూర్ణసూచన పదిలంబుగాజేశి
యెరుకను విడదీసి వేగిరముగ
భ్రమలుమానుటకునై పరిపరివిధముల
యుక్తుల జెప్పెద నూహజేసి
చెలనమేమియులేక శ్రేష్ఠమౌబుద్ధిచే
వినియు గ్రహించుమీవిశదముగను॥భ॥
సీ॥ యీవృత్తబట్టయ లేమిలేదనిమొదల్
మంత్రంబు సారాంశ మయ్యెనింక
మూలంబులేకయీ మురికిదేహముగుర్తు
యెరుగుచున్నదియన బరగురెండు

కలలోఁదోఁచినవాని గనలేముయాలాగె
యేమిలేదనియును యెన్నుమూడు
గనుక యీలాగున ఘనగురుమంత్రముల్
సారాంశమునెరింగి సత్యముగను ॥భ॥

సీ॥ రూపనామక్రియల్ రూఢిగాగలిగున్న
దంతయునీవని యంతుదెలియు
ఎందుచేతననంగ మెరుగదెల్పెదవిను
నీవలెనంతయు నిజముగాను
జననమొందియువృద్ధి యునుగల్గియాపైన
నశియించు చుండును నందువలన
సర్వంబునీవని సాటిజెప్పగవల్సె
సాక్షికముతో విను సద్గుణుండ ॥భ॥

సీ॥ అరయు మర్వదినాలు గైయున్న విద్యలును
నీవెమైయున్నావు నిశ్చయముగ
సకలార్ధమెరిగియు సర్వంబునేనని
నెరిగుండుమెరుకవే నింపుగాను
వక్కండవానీవు వరులెవ్వరునులేరు
దిక్కుయవ్వరోకాని తెలియబడదు
యికనీవుగానట్టి యీపూర్ణభావంబు
సూత్రంబునెరిగింతు సూక్ష్మముగను॥భ

సీ॥ వక్కండవానీకు వైపులన్నియునిండి
నిక్కమైయుండెను నేర్పుతోడ
సూదికొనయుమోప చోటులేకుండెను

నదిపరిపూర్ణమై యచలమూను
వర్షంబునకుతడు వదువాయువునకును
వెరువదు అగ్నికి భీతిపడదు
పెరుగదు విరుగదు కరుగదుమొరుగదు
పరిపరివిధముల పరుగులిడదు ॥భక్తు॥
సీ॥ నామరూపములేదు నష్టలాభములేదు
సుఖదుఃఖములయందు జొరకయుండు
కామాదిగుణముల కట్టులోనుండదు
మోహపాశంబులు మొదలెలేవు
భూషణదూషణా బొందగాబోదది
నీమనిష్టలు లేక నిల్చియుండు
గణుతింపజననమ రణముజెందగబోదు
శక్తియుక్తులు లేక చలనముడిగి ॥భక్తు॥
సీ॥ అదియెకైలాసంబు నదియెవైకుంఠంబు
నదియె బ్రహ్మావిష్ణు నదిశివుండు
నదెపరబ్రహ్మము నదియెగురుండును
నదియెసత్యంబును నదియెనిజము
నీకుముందున్నది నీవులేనప్డును
నీవున్నయపుడును నిశ్చయముగ
నిల్చియుండెనుగదా నీవందులోపల
నెట్లుంటివనగాను నెరుగుమింక ॥భక్తు॥
సీ॥ నిండుసముద్రంబు నుండినజలచరా
లుండినరీతిగా నుంటివయ్యా

జలచరంబులుబుట్టి చలరేగియు నసించ
నంబుధి నెరుగునే నల్లెవినుము
పుట్టిపెర్గియునీవు పొలుపొందుచుండినా
నిన్నెరుగ దచలంబు నిక్కముగను
నీవు బుట్టినరీతి నేనెరిగింతును
మూలంబు లేదాయె మురియబోకు॥భ॥

సీ॥ అరయనధ్యారోప మపవాదమేకాని
సత్యంబనేదృఢము జాయరాదు
అదియునెట్లన్నను ఆకాశపువ్వని
వంధ్యాసుతుండని వసుధలోన
నరవిషాణంబని దారుపురుషుడని
మృగతృష్ణలనియును మేలుగాను
శశిశృంగమనిరజ్జు సర్పంబుయనిశుక్తి
రజితంబుయనిభ్రమ రక్తిగల్గె ॥భక్తు॥

సీ॥ అవివిచారించంగ అగుపడుటే లేదు
ఆరీతినెరిగింతు నాలకింపు
పుష్పమాకాశాన పొలుపొందుచున్నదా
పుట్టువంధ్యకు బిడ్డపుట్టినాడ
నరునకు కుందేలు నకుకొమ్ములున్నవా
యెండమావులనీరు యక్కడుండె
మొద్దునరుండౌన ముత్యపుచిప్పెండి
తాడుసర్పంబౌన తరచిచూడ ॥భక్తు॥

సీ॥ అల్లె నీవునువచ్చి నట్టివారిసిపెండ్లి

యాడిమురియుచునుంటి యవిరళముగ
నరయు నీపోకడ నదియేలనంటివా
నేదెల్పెదనువిను నేర్పుతోడ
స్వప్నంబులోపలను సహజంబుగా నెన్నొ
గనుపడి మేల్కొన్న గానరావు
అటువలెనేనీవు అగుపడిపోదువు
వివరించిదెల్పెద వినుమునింక ॥భక్తు॥

సీ॥ కలలోపలనునొక్క కన్యనుపెండ్లాడి
బిడ్డలగనియును ప్రేమతోడ
చాలకాలంబిట్లు సౌఖ్యంబుగానుండి
బిడ్డలకునుపెండ్లి ప్రియముజేసి
సంతసంబునయుండ నంతలో సతిసుతుల్
నష్టంబుగాగానే కష్టమొంది
దుఃఖంచుచునుయెంతొ దుడుకునలేవంగ
నంతయులేదాయె నట్లునీవు ॥భక్తు॥

సీ॥ వచ్చిపోయెటివాడ వయ్యాయింతియెకాని
నిత్యంబుగావయ్య నిపుణచరిత
నీవుగాకున్నదే నిర్గుణంబనబడు
నందున నీవునే ననెటిభావ
మరయంగగనరాదు మహిలోపలనుయుంద
రెరుకసత్యంబన్న నెగిరిపోవు
నచలంబునెవరున సత్యంబుయనియన్న
నట్లెయుండునుగాని సణగిపోదు ॥భక్తు॥

సీ॥ గనుక నే జెప్పిన ఘనమంత్రములు మూడు
గ్రహించినది మొదల్ క్రమముగాను
పదకొండు రోజులు పర భ్రాంతి లేకుండ
నిశ్శబ్దముగ మది నిల్పియుండి
రోజుకు మూడ్వేలు రూఢిగా జేసిన
ముప్పది మూడ్వేలు ముఖ్యమవును
అచలంబు నిజమని ఆత్మకు దృఢమౌను
అది మొదల్ గురిదప్ప కాశలుడుగు॥ భ

సీ॥ నాగురు నాజ్ఞచే నాణ్యంబుగా బోధ
మొదటి నుండి తుదకు ముఖ్యమైన
సూత్రంబులతో నెంతో సోదిని బెంచక
చెప్పియుంటిని శిష్య శ్రేష్టముగను
యికగురు దక్షిణ యివ్వుము వేగంబె
యనమెరుక నుప్రియం బునను నాకు
యిచ్చియుంటివిగదా యిదియన్నటికి నీవు
మట్టక విహరించు ముద్దుతండ్రి ॥ భక్తు॥

సీ॥ యెందరు దూషించి నెందరు దిట్టినా
యెన్నెన్ని కష్టంబు లెక్కువైన
గురుమంత్ర మెల్లప్డు గురిగల్గియుండియు
నిద్రవచ్చెడుదాక నీల్గుదాక
మరువక యుండుమి మది సంశయాలన్ని
భస్మంబులౌచుండు భక్తిపరుడ
పెద్దల పాదగన్న ప్రేమతో దుత మ్రొక్కి

నతిభక్తితో నుండు నతిగుణుండ ॥భక్తు॥

సీ॥ యీదారి దప్పియు యేదారిజేరిన
అడవిత్రోవలెకాని ఆశలిడవు
నేదెలసితినని నీమనిష్టలుబూని
నిక్కగాబోకుడి నిపుణచరిత
సుఖదుఃఖముల రెంటి జూడుము సమముగా
శాంతబుద్ధితోయహం చంతనిలకు
శక్తికొలది భక్తిసలుపుచుండెడువార్ని
జేరిదూషింపంగ చెరుపుగలుగు ॥భక్తు॥

సీ॥ ఆర్యులతోవాద మాడగాబోకుమీ
వారుజెప్పెడిబోధవైనమినుము
సరసులు భాషింప సంతోషపడకుము
విరసులు దూషింప వీగబోకు
బ్రహ్మవిచారంబు పరగజేసెడువార్ని
పరీక్ష జేయకుసుమీ పరువుగాదు
నిన్నుదూషించినా నీవువారిని మళ్ళి
దూషింపబోకుమీ దుడుకుయాను॥భ॥

సీ॥ వకరిని వంచింప వలెననిబుద్ధియు
తలపెట్టగనుగొప్ప తప్పుయాను
వేషముల్ వేసియు వేదాంతినేనని
భ్రాంతిజెందగబోకు బాలకుండ
యెవ్వరైననిన్నును యెరిగింపనకముందే
నేజెప్పెదనబోకు నిశ్చయముగ

అట్లుబోధించినా అదియంతమాత్రంబు
అతుకగాబోదుగా యమలచరిత ॥భ॥

సీ॥ తామరపత్రాన తడియంటనట్లుగా
నాలుకపైజిడ్డు నిలువనట్లు
మజ్జిగలోవెన్న మరిగల్వనట్లుగా
దర్పణంబునముఖము దాకనట్లు
గారడీయునివలె కల్లిలరోసియు
అంటియంటనియట్లు నలరుభువిని
నీబోధనెవరైన నిన్నెరిగింపన
నెరిగింపువారల నరసివేగ ॥భక్తు॥ 98

సీ॥ పుత్తడివంటిదీ బోధనెవ్వరికైన
తెల్పకుమామది తెలియకుండ
నెదురువాదించెడు నెంతవారికినైన
చెప్పగాబోకుమీ శీఘ్రముగను
నరయనామతమెక్కు వనువారికిని నహ
మునుగలవారికి మొదలెవద్దు
కోపంబుగలవారు కోరినబహుగాను
బోధించబోకుమీ బుద్ధిమంత ॥భక్తు॥

సీ॥ ఆశగలవారికి నసలెబోధించకు
ద్రవ్యాపేక్షకులకు తగదునింక
విద్యామదంబున్న వివరింపబోకుమీ
కపటజులకునివ్వ నెపముగల్గ
గర్వంబుగలవార్ని కడకునుద్రోయుము

లోభంబునుండినా లోగియివకు
అభిమానముండినా అందించబోకుము
సంశయంబుండినా సంధినివకు॥భ॥ 100

సీ॥ పరధనంగోరేటి పామరుకివ్వకు
హింసించువారికి యివ్వదగదు
తల్లిదండ్రులు తొల్లిదైవమంచెంచక
వారిని తెక్లేటివారికొద్దు
కామంబుచే పరకాంతలగూడేటి
వారికిదెల్పగా వద్దుతండ్రి
యిట్టి వికారముల్ యికనెన్నొగల్గుండె
వాటిని విడనాడి వద్దికగను ॥భక్తు॥

సీ॥ గురుడెదైవంబని గురిగలియుండేటి
వారికి దెల్పుమీ వైనముగను
సంశయంబులుమాని సాత్వికంబులోనుండు
సరసులకెరిగించు సత్యముగను
ఆశనువదలియు నహమునుబాసియు
నట్టివారికిదెల్పు నందముగను
అభిమానమిడచియు ఆజ్ఞలోపలనుండు
వారికి నెరిగించు వాంఛతోడ ॥భక్తు॥

సీ॥ ధనధాన్యముల్గోరి దాష్టీకముతోవార్ని
వెరిపింపబోకుమి చెరుపుగలుగు
గురుడనతండ్రిగా గురునకు శిష్యుండు
కొడుకుగా జూడుమి కోరికలర

దేవుడు కోరునా జీవుడు లేదని
చిడిముడిపడబోన సిద్ధమటులె
గురుడాశవిడకున్న మరి శిష్యులోభైన
కడుహీనులిర్వురు కడకునొకటె॥ భ క్తు॥

సీ॥ నటుగాన నీవెరిగించుశిష్యునకును
మొదటిధర్మములన్ని ముఖ్యముగను
నీవులోభించక నేజెప్పనంతయు
బోధించుమయ్యయో బుద్ధిమంత
ఆపై నశిష్యుండు ఆజ్ఞ కుమీరగ
నడచుచుండిన మంచినాణ్యుడగును
అలాగుజేయక నాజ్ఞకుమీరిన
చెడిపోవునాతండు చేరివినుము ॥భ క్తు॥

సీ॥ సూర్యునికాంతియు శుచినశుచియునందు
వెలుచుండెనుగదా వేడుకలర
యంతియేకానియా కాంతికిమలినంబు
నంటగాబోవునే యమలచరిత
యాలాగెనీకును యణుమాత్రమైనను
నష్టంబులేదుగా నమ్మియుండి
హెచ్చుతగ్గులునీవు యేమాత్రమైనను
మదియందునుంచకు మాన్యచరిత ॥భ॥

సీ॥ అనియీవిధంబున నార్యుండుబోధించు
భావమంతయుగని భారమనక
వారుజెప్పెడిపనుల్ వాంఛతోడుత జేయు

భవబంధకర్మముల్ బాసిపోవు
యిందునసందేహ మెంతమాత్రములేదు
నమ్మి సేవింపుడీ నాణ్యులార
రేపుమాపనబోతె రూపకమెలేదాయె
వేగిరపడుమింక వేయునేల ॥భక్తు॥

సీ॥ యీవిధంబుననాకు యింపుగా దెల్పితిరి
సంశయంబునుదీరె సద్గురేణ్య
నీవు జెప్పినదంత నేర్పుతో భువినూట
యెనిమిదిసీసంబు లెంతొభక్తి
తోడపువ్వులదండ గడుపడిగాగూర్చి
వనరుగా రక్తాక్షి వత్సరమున
ఆషాడ శుద్ధష్టమందునమీకంత
మునహారమును వేస్తి మోదమలర ॥భ।

సీ॥ ఆనందముతో జేరి నతిభక్తిగల్గియు
నజ్ఞానరహితంబు ననగనొప్పు
నీశతకంబును నేమానపుండైన
వినికని చదివియు విశదముగను
యర్ధంబును గ్రహించి నాలాగు నడచిన
నిహముననే సౌఖ్యంబునింపుమీర
బడశియు పరిపూర్ణ భావంబు తెలిశయు
ముక్తినొందుదురయ్య ముఖ్యముగను

తే॥ గీ॥ భక్తులనుబ్రోవ బిరుదుచేపట్టినావు। నమ్మితిని నన్నుబ్రో
పువిన్నానెముగను। పుడమిశ్రీసంతపాటి పురవిహార। మదు
రూత్తమరంగేశ మానిచంద్ర॥ 108

శ్రీ రంగేశ్వరశతకం సంపూర్ణము.

గుంటూరు

కన్యకాముద్రాలయమందు

అచ్చుపనులు, బైండుపనులు, రబ్బరు ముద్రలు, లక్కసీళ్లు వ్యాపారాలు బహు అందముగను బాగుగను సరసముగను అడిగినకాలమునకు తయారుచేసి యివ్వబడును. ఒకపర్యాయము ఆర్డరుయిచ్చిన తమకే తెలియగలదు.

పి. చక్రపాణి అండ్ బ్రదర్సు,

యజమానులు